క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల సందర్శన



టేకుమట్ల: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను గురువారం తహసీల్దార్ మంజుల, ఎస్సై గట్ల సుధాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. అలాగే ఓటర్లకు కావల్సిన సదుపాయాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి



ములుగు రూరల్: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ అన్నారు. గురువారం జాగటి రవి అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు చలికాలం చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో దుప్పట్లను పంపిణీ చేయాలని అన్నారు. హాస్టల్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలు, స్వామి, మహేష్, శివ తదితరులు ఉన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా



టేకుమట్ల: ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న కీర్తిరెడ్డి



శాయంపేట: మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

టేకుమట్ల: మీ ఇంటి ఆడబిడ్డగా ఓటేసి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గర్మిళ్లపల్లి, రామకిష్టాపూ(వి), రాఘవాపూర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీ రావాలని అన్నారు. గోపాల్, గుర్రపు నాగరాజు, గీద సుమన్, బండారి సమ్మయ్య ఉన్నారు.

చిట్యాల మండలం అందుకుతండాలో..

చిట్యాల మండలం అందుకుతండాలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి ఎంతో ఉంటుందని అన్నారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

శాయంపేట: గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, కాట్రపల్లి, కొప్పుల, పెద్దకోడెపాక గ్రామాల్లో గురువారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి సత్యనారాయణరావు కేవలం పదవుల కోసమే పాకులాడుతున్నారని విమర్శించారు. అనంతరం ప్రగతిసింగారంలో బీఆర్ఎస్ నుంచి సీతారాంరెడ్డి, అశోక్‌రెడ్డి పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు రమేష్, రామకృష్ణ, మొగిలి, సుమన్ పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి గెలుపు కోరుతూ.. పట్టణంలోని 29వ వార్డులో మల్లిక సదానందం, 17వ వవార్డులో దొంగల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

బీజేపీని గెలిపించాలి

శాయంపేట: ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి బీజేపీ ఉందని ప్రధాని మోదీ ప్రకటించిన సందర్భంగా మాదిగలందరూ ఆ పార్టీకి అండగా నిలవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు విజయ్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి కీర్తిరెడ్డిని గెలిపించాలని కోరారు.

అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా..

- కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క



మంగపేట: ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న సీతక్క

మంగపేట: గిరిజన, గిరిజనేతర రెండు సామాజిక వర్గాలు తనకు రెండు కళ్లతో సమానమని, అన్ని వర్గాల ప్రజలకు తాను అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని రాజుపేట, వాగొడ్డుగూడెం, కత్తిగూడెం, బ్రాహ్మణపల్లి, బండారుగూడెం, అకినేపల్లిమల్లారం, మల్లూరు తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గిరిజన, గిరిజనేతర సమస్యను కొన్ని రాజకీయ పార్టీల నాయకులు వారి స్వార్థ ప్రయోజనం కోసం కావాలని మాయ మాటలతో ఓట్లు దండుకునేందుకు తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

బిల్టు ఫ్యాక్టరీ కార్మికులను అధికార బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ఆరోపించారు. మలాపురంలో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. రెండు దఫాలుగా జరిగిన ఎన్నికల్లో బిల్ట్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చి రాయితీలు ప్రకటించిన ప్రభుత్వం సమస్యను గాలికి వదిలేసిందన్నారు. ఫ్యాక్టరీ మూతపడిన కారణంతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు, ప్రత్యక్షంగా పరోక్షంగా నష్టపోయిన వారందరికీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం జరిగే విధంగా చూస్తా అన్నారు. బిల్టు తెరుచుకునే విషయంలో చిన్న అవకాశం వచ్చిన కీలక పాత్ర వహించి ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ములుగు: సీతక్కను గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని టీపీసీసీ నాయకురాలు పావని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు చేస్తామని అన్నారు. మహిళల సాధికారితకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ప్రచారంలో మహిళా నాయకులు స్వాతి, శ్రావణి, చైతన్య, సజ్జు, అనిత, మేఘన తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంగపేటలోని పార్టీ కార్యాలయంలో సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో జాడి సారక్క, దుర్గారావు, చిన్నమల్లయ్య, వెంకటయ్య, జనగం చిరంజీవి ఉన్నారు.

యాదవులు ఐక్యంగా ఉండాలి

వెంకటాపురం(కె): యాదవ కులుస్తులు ఐక్యంగా ఉండాలని యాదవ సంఘం నాయడు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని పాలెం ప్రాజెక్టు సమీపంలో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో వన భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన యాదవ సంఘం కులస్తులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. మహిళలు, చిన్న పెద్ద తేడా లేకుండా అటలు ఆడి పాటలు పాడి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం ఉరిసిచెట్టుకు మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహిచారు. నాయకులు జాగర శాంతమూర్తి, జాగర శివాజీ, గుండెల రాజు, ప్రశాంత్, ములకల ఐలయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.



హాజరైన యాదవులు

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

చిట్యాల: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత నవ నిర్మాణ సంస్థ (మారి) ప్రాజెక్టు మేనేజర్ గోపగాని సదానందం మాట్లాడుతూ.. 2030 సంవత్సరం నాటికి భారతదేశం నుంచి ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించడానికి యువతను చైతన్యవంతం చేయడం జరుగుతుందన్నారు.

కాటారం చేరుకున్న సీఆర్పీఎఫ్ పోలీసులు



సీఆర్పీఎఫ్ బలగాలతో ఎస్సై అభినవ్

కాటారం: అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, పలిమెల, కొయ్యూర్ పోలీస్ స్టేషన పరిధిలో ఎన్నికల విధులు నిర్వర్తించడం కోసం ఇతర రాష్ట్రాల నుంచి వివిధ బెటాలియన్లకు చెందిన సీఆర్పీఎఫ్ బలగాలు గురువారం కాటారం చేరుకున్నాయి. సుమారు 350 మంది జవాన్లు ఎన్నికల విధుల కోసం వచ్చినట్లు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆయా స్టేషన్ల పరిధిలో బెటాలియన్ ఉండటానికి తగు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్ ఎన్నికల విధుల నిర్వహణ గూర్చి సీఆర్పీఎఫ్ సిబ్బందికి వివరించారు.

జోరుగా మద్యం విక్రయాలు

- కనిపించని ఎన్నికల నిబంధనలు
- ఇతర మండలాల నుంచి మద్యం సరఫరా



బెల్టు షాపులో విక్రయిస్తున్న మద్యం

మంగపేట: మండలంలో మద్యం, గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న విక్రయాలు మాత్రం ఆగడం లేదు. మండలంలో అధికారికంగా మద్యం షాపులు లేనప్పటికీ గ్రామాల్లో వందల సంఖ్యలో ఉన్న బెల్టు షాపుల్లో బహిరంగంగా మద్యం, గుడుంబా విక్రయాలు నిర్వహిస్తుడడం విశేషం. ఎన్నికల నిబంధనల్లో భాగంగా పోలీసులు జిల్లా సరిహద్దులో బ్రాహ్మణపల్లి అటవిశాఖ చెక్‌పోస్టు వద్ద ప్రత్యేక చెక్ పోస్టును ఏర్పాటు చేసి ఆటోలు, కార్లు, జీపులు తదితర వాహనాలను క్షణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అయినప్పటికీ కొందరు బెల్టు షాపుల నిర్వాహకులు పొరుగున ఉన్న భద్రాద్రికొత్తగూడెం జిల్లా పినపాక, తాడ్వాయి మండలాల నుంచి ప్రధాన రహదారి నుంచి కాకుండా అడ్డదారుల్లో మండలానికి తీసుకువచస్తూ విక్రయిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల పేరుతో మద్యం తీసుకురావడం కష్టంగా మారిందని చెపుతూ ఒక్కో క్వాటర్ బాటిల్‌పై ఎమ్మార్పీ కంటే రూ.40 నుంచి రూ.60 వరకు, బీరుకు రూ.70 అదనపు ధరలకు పెంచి విక్రయిస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలను చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అబ్కారీ శాఖతో పాటు పలు శాఖలకు చెందిన కొందరు అధికారులు పరోక్షకంగా సహకరిస్తున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నిక కోడ్ నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులకు మద్యం విక్రయాలు జరుతున్న ఏటూరునాగారం మండలం రాంనగర్ మద్యం షాపు నిర్వాహకులకు సహకరిస్తున్నాడన్న ఆరోపణపై కలెక్టర్ ఏటూరునాగారం ఎక్సైజ్ స్టేషన్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అయినప్పటికీ మద్యం షాపుల నుంచి బెల్టు షాపులకు రాకుండా కట్టడి చేయక పోవడంపై పలు విమర్శలు వినవస్తున్నాయి. విషయంపై కలెక్టర్ స్పందించి మండలంలో మద్యం విక్రయాలను కట్టడి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

20 కేసులు నమోదు చేశాం..

ఎన్నికల నిబంధనల మేరకు బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలను నియంత్రించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు 20 కేసులు నమోదయ్యాయి. పూర్తి విక్రయాలను కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

– ఏటూరునాగారం ఎక్సైజ్ సీఐ, ఫకీరా

పథకాలు అందని ఇల్లే లేదు

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందని ఇల్లే లేదని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 21, 22వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలని, అభివృద్ధిపై చర్చించి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో సానుకూల స్పందన, పూర్తి విశ్వాసం ఉందన్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, ఉచితంగా 24గంటల విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం సహకారం ఇవ్వకపోయినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే చెందిందన్నారు. రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు ఏర్పాటు చేసి విద్యారంగాన్ని పటిష్టం చేసినట్లు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ల్యాబ్ రూంలు నిర్మించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా ఉదయం అల్పాహారం, కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా విద్య, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థికి ఉచితంగా దుస్తులు అందించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. మరోసారి మీ ఆశీర్వాదం కోసం వచ్చానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డుల ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట: ప్రచారం చేస్తున్న నాయకులు



భూపాలపల్లి అర్బన్‌: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

శాయంపేట : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఓటు ఎలా వేయాలో ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వెంకటరమణారెడ్డి గెలిపించారని ఓట్లను అభ్యర్థించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు వినుకొండ శంకరాచారి, గాజే రాజేందర్, దాసరి సమ్మయ్య, సుధాకర్, మో హన్, కరణ్, పాపయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

భూపాలపల్లి అర్బన్: బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా గురువారం జిల్లా కేంద్రంలో కేసీఆర్ సేవా దళం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బుర్ర అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ అమీర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ హాజరయ్యారు.

టేకు కలప స్వాధీనం



టేకు కలపతో అటవీ శాఖ అధికారులు

పలిమెల: మండలంలోని లెంకలగడ్డ వద్ద గోదావరిలో దాటిస్తున్న టేకు కలపను గురువారం పట్టుకున్నట్లు పలిమెల రేంజ్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. కలపను మహదేవపూర్‌లోని కలప డిపోకు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్, బీట్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

బొల్లారంలో వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

వాజేడు: మండల పరిధిలోని బొల్లారంలో అసంక్రమిత వ్యాధులపై శుక్రవారం వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారిని వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరీక్షల నిమిత్తం పంపించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులను పరీక్షించారు. గర్భిణులు, బాలింతలు, క్షయ వ్యాధి గ్రస్తులు, మధుమేహ వ్యాధి గ్రస్తులను పరీక్షించి మందులను అందజేశారు. ఆయనతో కోటిరెడ్డి, రాజేశ్వరి కన్యాకుమారి, ఆశ వర్కర్లు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల బైండోవర్

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం, కిష్టాపూర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను గురువారం మహాముత్తారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలో భాగంగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌కు ఎంపీటీసీ రాజీనామా

రేగొండ: బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు మండలంలోని మడతపల్లి ఎంపీటీసీ సూర స్వాతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలోని నియంతృత్వ పోకడలు నచ్చక రాజీనామా చేసినట్లు తెలిపారు. గ్రామానికి వచ్చిన నిధులు, అభివృద్ధి పనులలో నాణ్యత గురించి ప్రశ్నించినందుకు తన భర్తపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు.

పదవులు రాగానే పార్టీలు మారుతున్నారు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

మంథని: రాజకీయంగా ప్రోత్సాహం అందించి ఎంతో మందికి పదవులు ఇచ్చి గౌరవిస్తే డబ్బుల కోసం పార్టీలు మారి మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు విమర్శించారు. విలోచవరం, పోతారం, ఉప్పట్లలో గురువారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీసీలు, ఎస్సీలు ఎదగాలని పదవులు ఇస్తే డబ్బుల కోసం మోసం చేశారన్నారు. విలోచవరం గ్రామానికి చెందిన ఓ నాయకుడిని ఆదరిస్తే గ్రామంలో అభివృద్ధిని అడ్డుకున్నాడన్నారు. స్వప్రయోజనాల కోసం పార్టీలు మారేవారి గురించి ప్రజలు ఆలోంచించాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే గొల్లపల్లి నుంచి ముకునూరు వరకు అభివృద్ధి పనులు చేయని గ్రామం లేదన్నారు. పోతారం, విలోచవరం, ఉప్పట్ల గ్రామాల ప్రజలు ఏళ్లుగా గంగరోడ్డు కోసం ఎదురుచూశారని, అప్పటి మంత్రి గంగరోడ్డు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గంగరోడ్డు, గ్రామాల్లో సీసీరోడ్లు వేసినట్లు గుర్తు చేశారు.

సమాజ్‌వాదీ పార్టీ సంపూర్ణ మద్దతు

పుట్టమధును నియోజకవర్గ ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపింకోవాలని సమాజ్ వాద్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ అన్నారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. పుట్టమధుకు సమాజ్‌వాద్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పెద్దపల్లి మండల అధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ జూలపల్లి మండలాధ్యక్షుడు మారం వెంకటరమణ ఎండీ సర్వర్లు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

పుట్ట మధును ఆశీర్వదించాలి

కమాన్‌పూర్(మంథని): బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును ఆశీర్వదించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు యాదవ్ కోరారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు నల్లవెల్లి శంకర్, పిల్లి శేఖర్, విజ్జగిరి సమ్మయ్య, కుక్క చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మున్నూరుకాపు కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. బుధవారం రాత్రి మండలకేంద్రంలోని ఏవీఎస్ ఫంక్షన్‌హాల్‌లో మున్నూరుకాపు సంఘం నాయకులు తోట కోటేశ్వర్, దబ్బెట రాజేశ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.



కారు గుర్తుకు ఓటేయాలని అమ్మానాన్నకు చెప్పాలని చిన్నారిని అభ్యర్థిస్తున్న మధు

మున్నూరుకాపు కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. రూ.50 లక్షలతో మున్నూరుకాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరిస్తానని పేర్కొన్నారు. మండలకేంద్రానికి చెందిన చీమల పోచయ్యపటేల్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు రాజయ్య, వెంకటస్వామి భవన నిర్మాణానికి 15 గుంటల భూమి విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్, జిల్లా అధ్యక్షుడు దబ్బెట మహేశ్, పెండ్యాల్ సంపత్, కవ్వాల శేఖర్, తోట జనార్దన్, చీమల వంశీ, కొట్టె రాజేశం, గట్టు రమేశ్, బాసాని పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పలిమెల: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షుడు కుమ్మరి సుధాకర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన రమేశ్, తొర్రెమ్ భిక్షపతి, కుమ్మరి నారాయణ బీఆర్ఎస్‌లో చేరగా వారిని పుట్టమధు పార్టీలోకి ఆహ్వానించారు.